మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# లా,ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని నిరసన

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 12 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ ముగిసిందని, గతంలో ఇచ్చిన హామీ మేరకు పాలమూరు విశ్వవిద్యాలయంలో లా, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని పాలమూరు విశ్వవిద్యాలయం జెఎసి ఛైర్మన్ బత్తిని రాము డిమాండ్ చేశారు. పాలమూరు యూనివర్సిటీలో లా, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు కోసం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తిని రాము మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా విద్యాపరంగా తలమానికంగా ఉన్నటువంటి పాలమూరు యూనివర్సిటీలో లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఎన్నికలకు ముందు విద్యార్థులు వివిధ రూపాలలో కళాశాలల ప్రాధాన్యతను గురించి ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, స్పందించిన ప్రభుత్వం కళాశాలల ఏర్పాటు కోసం కావలసిన అవసరాలను రూపొందించి ప్రతిపాదనలు కోరిందని గుర్తు చేశారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కూడా కళాశాలలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికి కళాశాలను ప్రక్రియ ఎలాంటి ముందడుగు పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున స్థానిక ఎమ్మెల్యే, విశ్వవిద్యాలయ అధికారులు, ప్రభుత్వ పెద్దలు తక్షణమే ఏర్పాటు చేసే విధంగా దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ పియు అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ, విద్యార్థి నాయకులు కిందగేరి వెంకట్, శ్రీనివాస్ మాదిగ, భాస్కర్, హరిచంద్ర, అజీమ్, శ్వేత, శిరీష, స్రవంతి పాల్గొన్నారు.


కళాశాల ఆవరణలో నిరసన తెలుపుతున్న పియు జేఏసి

# కార్మికుల ఆకలి.. గోస పట్టదా..

- అధికారులకు, కాంట్రాక్టర్‌కు కుదరని సయోధ్య
- విచారణ పేరుతో ఆగిన జీతాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి కార్మికుల నిరసన


ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** వనపర్తి జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి, రోజు రోజుకి దీన అవస్థగా మారింది. రెక్క ఆడితే తప్ప డొక్కాడదు అన్నట్లు, వాళ్ళ కుటుంబాలు జీవిస్తుంటాయి. కొందరి నెలవారీ జీతంతో కుటుంబం నడుస్తుంది. అలాంటి తరుణంలో జిల్లా దవాఖాన అధికారులు, కాంట్రాక్టర్‌కి మధ్య ఉన్న విభేదాలతో, కార్మికుల పొట్టగొడుతున్నారు. కార్మికుల నెలవారీ జీతాలతో అరువు మీద కిరాణా కొట్టులో నిత్యవసర వస్తువులను తీసుకుంటున్నారు. నెల వచ్చేసరికి జీతం డబ్బుతో అతనికి చెల్లించి, మరలా యధావిధిగా కాలం గడుపుతూ వస్తుంటారు. అలా నడుస్తున్న కుటుంబాలు ఇప్పుడు మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో, ఇచ్చేవాళ్ళు ఇవ్వలేకపోతున్నారు. ఏం కొనాలో,ఏం తినా లో కూడా తెలియని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి అధికారులు, కాంట్రాక్టర్ ఎప్పుడు జీతాలు జమ చేస్తారో అని కార్మికులు తమ ఎదురు చూడడం వాళ్ల వంతు అయింది. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, మందులు చూసుకోడానికి, ప్రైవేట్ ఫైనాన్స్ వాళ్ళ దగ్గర అప్పు తీసుకొని కుటుం బం గడపాల్సి వస్తుంది. జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ కాంట్రాక్టర్ వారి లబ్ధి కోసం వందల మంది కార్మికుల ఉసురు పోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అందని జీతాలు..**

జిల్లా సూపరింటెండెంట్ అధికారికి, కాంట్రాక్టర్ కి సయోధ్య కుదరకపోవడంతో విచారణ అనే పేరుతో బూత్ అద్దంలో చూపిస్తూ కాలం గడుపుతున్నారు. ఇది వాళ్ల స్వార్థ ప్రయోజనాలు తప్ప, ఈ విచారణతో కార్మికులకు ఒరిగేది ఏమి లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అలా అని జీతాలు పెంచి కార్మికులకు ఇస్తారని నమ్మకం కూడా లేదు. అలాంటి తరుణంలో విచారణ అనే కుంటి సాకుతో మభ్యపెడుతూ - మిగతా4లో..


పెండిగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని జిల్లా సూపర్డెంట్ అధికారికి వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

# విద్యా రంగానికి ప్రాధాన్యం..

- అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- జిల్లాలో 642 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల ద్వారా మౌలిక సౌకర్యాలు : జిల్లా కలెక్టర్ జి. రవినాయక్
- బడి బాట సందర్భంగా విద్యార్థులకు ఉచిత యూనిఫాం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ



పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ రవినాయక్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, డీఈఓ రవిందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలో షాషాబ్‌గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొ॥ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు ప్రారంభం రోజున విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు పంపిణీ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రవినాయక్‌తో కలిసి ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని మంచి ఆలోచనతో, సంకల్పంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్‌లు, త్రాగునీరు, రిపేర్‌లు, డ్యూయల్ డెస్కులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం చేపట్టడం నిశ్శబ్ద విప్లవంగా అభివర్ణించారు. పాఠశాలలు ప్రారంభం కాగానే మహిళా సంఘాల విఓల ద్వారా దుస్తులు కుట్టి విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాం అందించడం పట్ల వారిని అభినందించారు. బడి ప్రారంభం రోజునే విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టడం అద్భుతమని కొనియాడారు. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అద్భుతాలు జరగబోతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత నిర్వీర్యం చెందారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలపై దృష్టి పెట్టిందని, భవిష్యత్ తరాలు బాగుండాలని కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతుందన్నారు. ఉపాధ్యాయులు నూతన పద్ధతులతో విద్యార్థులకు పాఠ్య బోధన అందించాలని అన్నారు. విద్యా రంగంలో రాష్ట్రంను దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంచేందుకు ఉపాధ్యాయులు సహకారం అందించాలని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో పాల్గొనాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలు ఉపయోగించుకుని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులతో పోటీ ప్రపంచంలో టాపర్స్‌గా నిలవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సత్ సంకల్పంతో వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుద్దీకరణ, మైనర్ రిపేర్‌లు, కంపౌండ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

వాల్, టాయిలెట్‌లు వాడుకలో తీసుకురావడం, బాలికల టాయిలెట్ నిర్మాణం, పెయింటింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 642 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక సౌకర్యాలు పనులు చేపట్టినట్లు, మొదటి దశలో 490 పాఠశాలల్లో, రెండవ దశలో 152 పాఠశాలల్లో పనులు చేపట్టినట్లు తెలిపారు. మొదటి దశలో చేపట్టిన పనులు 85 శాతం పూర్తి కాగా, రెండవ దశలో పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. పాఠశాలలు పున: ప్రారంభం కాగానే విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ప్రాథమిక తరగతుల విద్యార్థులకు వర్క్ బుక్స్, ప్రజా ప్రతినిధుల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు దుస్తులు కుట్టి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి బయట ఉన్న, బడి మానేసిన విద్యార్థుల వివరాలు, తల్లిదండ్రుల వివరాలు ఉపాధ్యాయులకు తెలిపితే విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి బడిలో చేర్పిస్తారని అన్నారు. జీవితంలో స్థిరపడడానికి, ఉద్యోగంలో గాని, వ్యాపారంలో గాని, నచ్చిన రంగంలో రాణించడానికి చదువు ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కలెక్టర్ ఉద్బోదించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, బైకాని బాలుయాదవ్ పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన విద్యార్థులు

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి

**గద్వాల ప్రతినిధి జూన్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల మండలం పరమాల గ్రామ శివారు వద్ద నూతనంగా నిర్మించిన ప్రథమిక పాఠశాల వద్ద బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు 90 శాతానికి పైగా ఉంటేనే వాళ్లు చదువులో రాణిస్తారన్నారు. గతేడాది 10 వ తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే చివరి నుంచి రెండో స్థానిక నిలవడానికి విద్యార్థులు హాజరు శాతం తక్కువగా ఉండడమే ప్రధాన కారణం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభగల ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలో ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, రాత పుస్తకాలు అందజేయుడమే కాక మధ్యాహ్న భోజన సౌకర్యం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎంతో మంది ఉన్న తోద్యోగాలు సాధించాలని, ప్రజా ప్రతినిధులుగాను రాణిస్తున్న వాళ్లు చాలామంది ఉన్నారని చెప్పారు. ఆయా పాఠశాలల్లో అమ్మా ఆదర్శ కమిటీలను ఎన్నుకోని అవరమైన మరమ్మత్తులు చేయించడంతో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ఈ విద్యా సంవత్సరం మొదటి రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేయాలన్న సంకల్పంతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో దుస్తులను కుట్టించినట్లు తెలిపారు. ఫలితంగా ప్రభుత్వం తరపున మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి లభించి ఆర్థికంగా ఎదిగేందుకు సభకరించినట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రతివారం పేరెంట్స్ మీటింగ్ లు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో అంది స్తున్న సౌకర్యాలను తెలియజేయడమే కాక, పిల్లలను పనికి పంపకుండా తప్పకుండా బడిలో చదువుకునేలా సభకరించాలని కోరాలని తెలిపారు. 14 ఏళ్లలోపు బాలబాలికలందరూ తప్పకుండా పాఠశాలలో చదువుకోనెలా చూడాలని, తల్లింద్రడులు వాళ్లతో పని చేయించడం చట్టరీత్య నేరం అని చెప్పారు. పిల్లలను బాగా చదివిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని, గొప్ప స్థాయిని చేరుకునే ఆవకాశం ఉందన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేశారు. బడి బాటకు సంబంధించిన కరపత్రాలను విద్యా శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కలెక్టర్ ను సన్మానించారు. నూతపంగా నిర్మించిన పాఠశాలకు అవసరమైన వంటగది, ప్రహారీ గోడ్ల నిర్మించాలని ఉపాధ్యాయులు కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర, ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, ఎం.ఈ .ఓ సురేష్, సెక్టోరియల్ అధికారి హంపయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ధనలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం...!

**విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నంతంగా రాణించాలి...!**
**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి జూన్ 12 ప్రభాతవార్త :** బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునఃప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజన వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పిచైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి తో కలిసి , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి హాజరయ్యారు పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సరస్వతి పూజ నిర్వహించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కలెక్టర్, జడ్పి చైర్మన్, ఎమ్మెల్యే శుభాకాంక్షలు, పాఠ్యపుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ - మిగతా4లో..



బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

# విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల బాధ్యత...

- సర్కారు బడులతోనే ఉజ్వల భవిష్యత్తు...
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

**వంగూరు, జూన్ 12 ప్రభాతవార్త:** విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు వారి తల్లిదండ్రులదే బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులందరు ఏకాగ్రతతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు పేర్కొన్నారు. పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా సరస్వతిమాత విగ్రహానికి పూజ నిర్వహించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కలెక్టర్, ఎంపీలు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం సర్కారు బడుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు అందించడంతో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద అన్ని రకాల మౌళిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకోస్తుందని ఆయన పేర్కొన్నారు. సర్కారు బడుల్లో చదువుకున్న విద్యార్థులు భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చూడాలని ఆయన తెలిపారు. చదువుతో పాటు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ సమతుల్యతపై అవగాహన కల్పించాలని, ఉన్నత రంగాల్లో రాణించిన వారు చాలా మంది ఉన్నారని, బడి, బయట పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్ధేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు.

**విద్యారంగం బలోపేతానికి సీఎం రేవంత్ కృషి...**
**-పార్లమెంట్ సభ్యులు మల్లురవి...**

రాష్ట్రంలో విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాధాన్యతనిస్తున్నారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని, ఎళ్లవేళలా సహకారం ఉంటుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించడంతో పాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలు, 2 జతల దుస్తులు, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, సీఎం సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి, ఏఓ తనూజరాజ్, డీఈఓ గోవిందరాజులు, ఆర్‌డీఓ శ్రీనివాసులు, నాయకులు కృష్ణారెడ్డి, హేమారెడ్డి, లాలుయాదవ్, శేఖర్ తదితరులు ఉన్నారు.


విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎంపీ

## మొట్ట మెదటి గద్వాల బీసీ ఎమ్మెల్యే గట్టు భీముడు

**మాజీ ఎమ్మెల్యే కీ.శే గట్టు భీముడికి నివాళులు**

**అర్పించిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత**

**గద్వాల ప్రతినిధి జూన్12 ప్రభాతవార్త :** గద్వాల తాలుకాకు మొట్ట మెదటి బీసీ ఎమ్మెల్యే గట్టు భీముదని జెడ్పి చైర్మన్ సరిత అన్నారు. గట్టు మండలం బల్గేర గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కీ.శే గట్టు భీముదు 5వ వర్ధంతి సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి జెడ్పి చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మ శాంతి చేకురాలని ఆకాంక్షించారు.



గద్వాల మొదటి సారి బీసీ ఎమ్మెల్యేగా తనదైన శైలిలో పరిపాలన నిర్వహించి, ప్రజలు మనసులో చిరస్మరణీయ ముద్ర వేసుకున్నారని సరిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గట్టు భీముదు సతీమణి భువనేశ్వరి, తమ్ముడు మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, మధూదన్ బాబు, అమరావాయి కృష్ణా రెడ్డి, అచ్చన్న గౌడ్, సమి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి

**తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్**

**ఉప్పునుంతల,జూన్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను వెంటనే నియమించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పాఠశాలలు పున: ప్రారంభం అయినందున పాఠశాలలో పరిశుభ్రతకు విఘాతం కలుగుతున్నం దు వల్ల ప్రతి పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, అదేవిధంగా ఉచిత విద్యుత్ అందిం చాలని ఆయన డిమాండ్ చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు.



సకాలంలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను పూర్తి స్థాయిలో అందించాలని, డీఎస్సీ నిర్వహించే వరకు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో విద్యా వాలంటీర్లను నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. ఇది మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం కోసం రెండు వేలకోట్లు ప్రకటించినందుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వాటికి ప్రాధాన్యత క్రమంలో వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు.

## గిరిజన సంక్షేమ గురుకులాలలో

## బ్యాక్ లాగ్ సీట్లకు దరఖాస్తు చేసుకోండి

**ప్రాంతీయ సమన్వయధికారి నాగార్జున రావు**

**గద్వాల ప్రతినిధి జూన్ 12 ప్రభాతవార్త :** 2024- 25 విద్యా సంవత్సరమునకు తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం యందు 1-5 తరగతి వరకు బ్యాక్ లాగ్ ఖాళీలు ఇంగ్లీష్ మీడియం సీబీఎస్ సిలబస్ నందు ప్రవేశము కోరకు దరఖాస్తు లు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి కె. నాగార్జున రావు ఒక ప్రకటలో తెఇపారు. మహబూబ్ నగర్ (రీజియన్) నందు మినీ గురుకులం జడ్చర్ల, మినీ గురుకులం గండీడ్, మినీ గురుకులం బిజినేపల్లి , మినీ గురుకులం లింగాల, బినీ గురుకులం అమరాబాద్ కలవు. గిరిజన విద్యార్థినిలు మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు లు నేరుగా ఏ మండలములోని విద్యార్థినిలు ఆ మండలం విద్యార్థినిలకు మొదటి ప్రాదాన్యత ఉంటుందని, మండల మునకు సంబంధించిన విద్యార్థినిలు లేనిచె ఇతర మండలము వారికి అవకాశయు కల్పించబడుతుందని అన్నారు. లాటరీ పద్ధతిన ఎంపిక జరుగుతుందని ఎంపికైనా విద్యార్థినిలకు ఉచిత వసతి, భోజనము నోటు పుస్తకాలు , బెడ్స్, దుస్తులు మొదలగు సౌకర్యాలు కల్పించబడును. దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేది ఈనెల 20, లాటరీ తీయబడు తేది 23 , కౌన్సిలింగ్ 30 న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కీ.శే.గట్టు భీముడు 5వ వర్ధంతి

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**

**గద్వాల ప్రతినిధి జూన్ 12 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం బల్గేర గ్రామంలో మాజీ ఎమ్మెల్యే క్రీ.శే. గట్టుభీముడు 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి, తమ్ముడు మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఎంపీపీ విజయ్, జడ్పిటిసిలు బాసుశ్యామల, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేశ్ నాయుడు, కౌన్సిలర్ మురళజ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భీమ్‌రెడ్డి, రామకృష్ణ నాయుడు, వారి కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**ఉప్పునుంతల, జూన్ 12 ప్రభాతవార్త :** పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రాథమిక బాలికల పాఠశాల హెచ్ఎం కట్ట నరసింహారెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం పాఠశాల పున: ప్రారంభం సందర్భంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటా సందర్శనలో భాగంగా బడి ఈడు పిల్లలను, బయట ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థుల పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని హెచ్ఎం నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం కట్ట నరసింహారెడ్డితో పాటు ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, శేఖర్ ముదిరాజ్, వెంకటలక్ష్మిలు పాల్గొన్నారు.



## అడ్డాకుల తహసిల్దార్

## కార్యాలయంలో 14న ఇసుక వేలం..

**అడ్డాకుల,జూన్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కందూరు గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనుమతులు లేకుండా స్టోన్ క్రషర్ దగ్గర డంపు చేసిన 12 ట్రాక్టర్ల ఇసుకను ఈనెల 14వ తేదీన శుక్రవారం అడ్డాకుల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో 11 గం.లకు బహిరంగ వేలం నిర్వహించినట్లు అడ్డాకుల తహసిల్దార్ మదన్‌మోహన్‌గౌడ్ తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనేవారు రూ.2వేలు, సాండ్ మేనేజ్‌మెంట్ మహబూబ్‌నగర్ పేరును స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో డిడి కట్టి వేలంలో పాల్గొనాలని సూచించారు. డిడి కట్టినవారు 14వ తేదీన 11 గం.లలోపు అడ్డాకుల తహసిల్దార్ కార్యాలయలో డిడిలను అందజేసి వేలంలో పాల్గొనాలని ప్రభుత్వ నిబంధన ప్రకారం వేలం కనీసం పాట 18 వేల 408 రూపాయలు నిర్ణయించడం జరిగింది. దీనికి అదనంగా వేలంపాట పాడి దక్కించుకున్న వారు పాడిన వేలం మొత్తానికి ఐదుశాతం జీఎస్టీ కూడా చెల్లించాలని మండల తహసిల్దార్ తెలిపారు.

# అట్టహాసంగా పాఠశాలల పున:ప్రారంభం..!!

**- పలు పాఠశాలల్లో విద్యార్థులకు**

**పాఠ్యపుస్తకాలు,ఏకరూపదుస్తుల పంపిణీ..**

**- పువ్వులతో అధికారులకు స్వాగతం పలికిన విద్యార్థులు..**

**భూత్పూర్,జూన్ 12,ప్రభాతవార్త :** వేసవి సెలవుల అనంతరం బుధవారం అట్టహాసంగా పాఠశాలలు పున: ప్రారంభ మయ్యాయి.భూత్పూర్ మండలంలోని 52 ప్రభుత్వ బడులతో పాటు పాతికవరకు ఉన్న ప్రభుత్వ గుర్తింపును కల్గిన ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకున్నాయి.ఉదయం పాఠశాలల ఆరంభానికి ముందు ఎనిమిదిన్నర గంటలకు వానచినుకులు విద్యార్థుల్ని పాఠశాలలకు ఆహ్వానించాయి.తొలిరోజు కావడంతో పాఠశాలలకు విద్యార్థుల హాజరుశాతం పాతిక వరకు కూడా నమోదు కాలేదని తెలుస్తోంది.ఇక పాఠశాలల పున: ప్రారంభాన్ని అధికారులు,ప్రజాప్రతినిధులు ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు.కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. పట్టణంలోని మూడో వార్డు లంబడికుంట తండాలో పాఠశాలను మండల విద్యాధికారి నాగయ్య,మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్‌తో పాటు సీఆర్‌పి ఇక్రమ్‌లు సందర్శించగా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అధికారులకు పువ్వులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంఈఓ నాగయ్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం కోట్లాది నిధులు వెచ్చిస్తోందని,విద్యార్థులు ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులతో పాటు ఉచిత భోజన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. అనంతరం ఎంఈఓ నాగయ్య సమక్షంలో స్పెషలాఫీసర్ ప్రవీణ్‌కుమార్,సీఆర్‌పి ఇక్రమ్‌లు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూపదుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్‌బేగం,పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌నాయక్,తండావాసులు పాల్గొన్నారు.



లంబడికుంట తండా పాఠశాలకు వచ్చిన ఎంఈఓ,స్పెషలాఫీసర్, సీఆర్‌పీలకు పువ్వులిచ్చి స్వాగతం పలుకుతున్న పాఠశాల చిన్నారులు



పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న అధికారులు

# ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తాం: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**అమరచింత జూన్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల, బాలికల పాఠశాల, డిఎంఆర్ ప్రభుత్వ పాఠశాలల పున ప్రారంభ సందర్భంగా విద్యార్థులకు మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల మరమ్మత్తు కోసం మక్తల్ నియోజకవర్గానికి 16 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అమరచింత మండల ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తుల కోసం కోటి ఆరు లక్షల నిధులతో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. విద్యార్థుల వేసవి సెలవులు ముగియకముందే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి కేటాయించిన నిధులలో 50 శాతం నిధులు గ్రామాల అభివృద్ధికి 30 శాతం ప్రభుత్వ బడుల అభివృద్ధికి ఖర్చు చేస్తామని ఆయన అన్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యా సంస్థల వైపు చూడకుండా ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించి సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రంలో ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన అన్నారు. అమరచింత జడ్పీహెచ్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు భోజనశాల హాలు నిధులు లేక కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యేకు వివరించారు తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న విద్యార్థుల భోజనశాల హాలు పనులను చేపట్టాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అమరచింత జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## నైతిక విలువలతో కూడిన విద్య : జడ్పీ వైస్ చైర్మన్

**జడ్చర్ల,జూన్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో నైతికతతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య అన్నారు. జడ్చర్ల పట్టణంలో పదో వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలను పున: ప్రారంభించారు. మంగళ వాయిద్యాలు, మామిడి తోరణాలతో, రంగవల్లులతో పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. సమావేశంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తెలుగు మీడియం పాఠశాల పున: ప్రారంభ సమావేశంలో జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ గోవర్దన్, మున్సిపల్ చైర్మన్ లక్ష్మి, ఎంఈఓ మంజులాదేవిలు కలిసి విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో వసతుల గురించి విశాలమైన గదులు, డిజిటల్ క్లాస్ గదులు విశాలమైన ఆటస్థలము, గ్రంథాలయపు పుస్తకాల సౌకర్యాలు ఉచిత పాఠ్య పుస్తకాలు, గురుకుల ప్రత్యేక శిక్షణలు, డిజిటల్ తరగతుల ద్వారా బోధన డ్యూయల్ డెస్క్ డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఉచిత మధ్యాహ్న భోజన వసతి సహా రాగి జావా వసతి కల్పించినట్లు తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, త్రాగునీరు సదుపాయాలు కలవు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో యూనిఫాం, నోటు పుస్తకాలు, దుస్తులు, పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్లానింగ్ కో ఆర్డినేటర్ గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు నిత్యానందం, ప్రధాన ఉపాధ్యాయురాలు శారద, అనురాధ, సువర్ణ, ఏఏపిసి చైర్మన్ మంగ, పూర్వ విద్యార్థి గోనెల రాధాకృష్ణ, కరాటే శ్రీను, ఇర్ఫాన్, శశికిరణ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్, ఎంఈఓ, జడ్పీ సీఈఓ

## ఘనంగా ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేఖ దినోత్సవం

**ఉప్పునుంతల,జూన్ 12 ప్రభాతవార్త :** ప్రపంచ బాల కార్మిక ప్రత్యేక దినోత్సవం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే వయసు తక్కువ ఉన్న బాల బాలికలు వ్యవసాయ, కార్మిక, కూలీ పనుల్లో చేరకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరి చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బాలల విద్యా, రక్షణ తదితర హక్కుల పట్ల ఆయన అవగాహన కల్పించారు. సమాజంలో వ్యక్తులు, అందరి సమిష్టి బాధ్యతని తెలియజేశారు. బాలలను పనిలో పెట్టుకోవడం చట్ట పరంగా నేరమని, వారు శారీరకంగా, మానసికంగా ఇది భవిష్యత్తుకు కావలసిన నైపుణ్యాలను అందించే విద్యలలో చేర్పించి వారికి మౌలిక వసతులు కల్పించే విధంగా కృషి చేయాలని సూచించారు. పిల్లలకు చదువు ద్వారానే జ్ఞానం, నైతిక విలువలు పొంది ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని పాఠశాలలు పున: ప్రారంభం కావడం జరిగిందన్నారు. గ్రామాలలో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ఉచితంగా అందించిన పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.




బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్న బాలుర పాఠశాల విద్యార్థులు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఎంపీపీ వెల్లడి

**ఆత్మకూర్ జూన్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోని పేద ప్రజలకు విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించబడుతుందని ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు మున్సిపల్ చైర్మన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ తదితరులు అన్నారు బుధవారం రోజు పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ఆత్మకూరు మండలంలోని ఖానాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్య కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే బడి ఏడు పిల్లలను చేర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై పెడుతున్న ఖర్చును సమాజంలోని ప్రతి ఒక్కరు గుర్తించి కార్పొరేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా అందిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేశారు అనంతరం బడి ఏడు పిల్లలకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ దుస్తులను ఉచితంగా అందజేశారు. ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఒకటో వార్డు సభ్యులు చిన్నయ్య తదితరులతో పాటుగా పలువురు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



చిన్నారి బాల బాలికలకు పాఠ్యపుస్తకాలు దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



**కొత్తకోట జూన్ 12 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామానికి చెందిన నాగరాజ్ గౌడ్ కు ప్రమాదవశాత్తు కాలు పోవడం జరిగింది, ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృత్రిమ కాలు కోరకు లక్ష 35వేల రూపాయల ఎల్ఓసిని మంజూర్ చేయించి బాధితునికి అందజేశారు.ఈకార్యక్రమంలో వడ్డేవాట గ్రామస్తులు పార్టీ నాయకులు తరుణ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పనిముట్లు

**ఆత్మకూరు జూన్ 12 ప్రభాతవార్త:**ఆత్మకూర్ అమరచింత మండలాలకు సంబంధించిన రైతులకు ఆత్మకూరు మండలం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రైతులకు సరసమైన ధరలకు వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లుగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నవనీత సిసి అన్వర్ ఆంజనేయులు తదితరులు విలేకరులకు తెలిపారు ఈ మేరకు వారు బుధవారం ఆత్మకూరు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్లు కల్టివేటర్లు గుంటుక రోటోవేటర్లు తదితర వ్యవసాయ పనిముట్లను సామాన్యతలకు రైతులకు అందుబాటులో ఉంచినట్లుగా వారు తెలిపారు అవసరమైన రైతులు ఆత్మకూరులోని ఎంఎస్ఎస్ కార్యాలయంలో సంప్రదించి వ్యవసాయ పనిముట్లను వినియోగించుకోవల్సిందిగా వారు కోరారు.

## చేనుగొని పల్లిలో బడిబాట



**గద్వాల ప్రతినిధి జూన్ 12 ప్రభాతవార్త:** చెనుగొనిపల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో బడిబాటలో భాగంగా బుధవారం పేరెంట్స్, టీచర్స్ మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల పేరెంట్స్ అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్మిస్ట్రెస్ ఉమాదేవి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీసభ్యులు పాఠశాలప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,ఉపాధ్యాయులు రవికృష్ణ,రామన్‌గౌడ్, బాలరాజు,సురేందర్ రావు, తన్వీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్

## యువ నాయకుడి జన్మదిన వేడుకలు

**కొత్తకోట జూన్ 12 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ బిఆర్ఎస్ యువ నాయకుడు గణేష్ జన్మదిన వేడుకల సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శాలువా కప్పి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. బుధవారం భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ భర్త పొగాకు విశ్వేశ్వర్, జడ్పివైస్ చైర్మన్ వామన్ గౌడ్ 13వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జి అయ్యన్న మాజీ ఎమ్మెల్యే ఆల దృష్టికి తీసుకెళ్లడంతో గణేష్ ను శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, వెంకటేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఖాజా, తిరుపతి, వసీమ్, మహేశ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.





పాఠ్యపుస్తకాలు దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యమైన విద్యను అందించాలి

**వీపనగండ్ల జూన్12 ప్రభాతవార్త:**ప్రభుత్వపాఠశాలలో నైపుణ్యమైన విద్యను అందించినప్పుడే ఆ పాఠశాలలను విద్యార్థులు ఆదరిస్తారని వీపనగండ్ల ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు బుధవారం నాడు పాఠశాల పూనఃప్రారంభ సందర్భంగా మండలంలోని పిఎస్ కల్వరాల హరిజనవాడ పాఠశాలలు పునః ప్రారంభించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మారుతున్న పరిస్థితుల్లో ఎప్పటికప్పుడు విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నూతనత్తేజాన్ని కలిగిస్తూ కాంపిటేషన్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయ్యే విధంగా వాటినీ దీటుగా ఎదుర్కొనే విధంగా విద్యార్థులను రెపేరు చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అప్పుడే ప్రైవేటు పాఠశాలల్లో పెరుగుతున్న మోజును తగ్గించగలమన్నారు ఉపాధ్యాయుల మీద ఇప్పుడు గురుత్తర బాధ్యత ఉండాలని ఉందని ఆ బాధ్యతను వారు పూర్తిస్థాయిలో న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు అప్పుడే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఎదురుగోగలమని ఆయన తెలిపారు పాఠశాలలో మామిడి తోరణాలతో అలంకరించి పాఠశాలలను ముస్తాబు చేశారు ఇట్టి కార్యక్రమానికి స్థానిక ఎంపీ.డీ.ఓ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాఠశాలకు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్నం భోజనం , మంచి విద్యను అందించే ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన అన్నారు. కనుక విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ యువకులు అందరూ కలిసి విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వీనపగండ్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు కాంతమ్మ, లక్ష్మి, టిఎన్ఎఫ్ నరసింహ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం వెంకటేష్, రవికుమార్, స్థానిక పంచాయతీ సెక్రటరీ కురుమయ్య, నరసింహనాయుడు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయానికి తూట్లు

◆చినుకు పడితే కార్యాలయంలో నీళ్లు ◆పట్టించుకోని మున్సిపల్ అధికారులు
◆మరమ్మతుల పేరుతో లక్షల రూపాయల ప్రజాధనం వృథా!?



తూట్లు పడ్డ పిఒపి సీలింగ్, మున్సిపల్ కార్యాలయం పై కప్పు నుంచి నీళ్లు

**వనపర్తి ప్రతినిధి జూన్ 12 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం లోని ఉన్న మున్సి పల్ కార్యాలయంని 50 లక్షల రూపాయలు వెచ్చించి, మరమ్మతులు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తాత్కా లికంగా జిల్లా ఎస్పీ కార్యాలయం కేటాయించడం జరిగింది. వారు కొన్ని సంవత్సరాలుగా పాలన కొనసాగించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి తరలించడం జరిగింది తద్వారా కార్యాలయం ఉన్న, డోర్ కాటన్లు, బిరువాలు, ఫర్నిచర్ కొనడానికి, కాంపౌండ్ వాళ్లుకట్టడానికి,రంగులు వేయడానికి లక్షల రూపాయలు ఖర్చు చేసినారు కానీ మున్సి పల్ కార్యాలయంలోపై కప్పు నుండి నీళ్లు కారుతున్నాయి లక్షల రూపాయలు ఖర్చు చేసి దీనిని వీటి మరమ్మ తులు చెప్పటకపోవడం గమనర్హం, మున్సి పల్ కార్యాలయానికి ప్రజలు వందల మంది వస్తుంటారు వచ్చే పోయే వారికి దాహం వేస్తే కనీసం నీళ్ల సౌకర్యం కూడా కల్పించలేని స్థితికి తయారైంది వనపర్తి మున్సి పల్ కార్యాలయం

## విద్య ద్వారానే ప్రగతి సాధ్యం

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్12 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడు వారి జీవితం మారుతుందని, ప్రజా ప్రతినిధిగా మేము, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపినప్పుడే వారికి మంచి జరుగుతుందని మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నుంచి పాఠశాలల పున: ప్రారంభం నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్‌ఆనంద్‌గౌడ్, ఉపాధ్యాయులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్చర్ల డివిజన్‌లో 39,565 మంది అర్హులు

- గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జడ్చర్ల డీఈ కృష్ణమూర్తి



వివరాలు వెల్లడిస్తున్న డీఈ కృష్ణమూర్తి

**జడ్చర్ల, జూన్12, ప్రభాతవార్త:** జడ్చర్ల డివిజన్‌లో జీరో బిల్ అందజేస్తున్నట్లు డీఈ కృష్ణమూర్తి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన గృహజ్యోతి పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. డివిజన్‌లో పరిధిలోని జడ్చర్ల, రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్, భూత్పూర్,అడ్డాకుల, మూసాపేట కలిపి మొత్తం 1,40,270 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉండగా 39,565 కనెక్షన్లకు తెల్ల రేషన్ కార్డులకు విద్యుత్ మీటర్లను లింగ్ చేసినట్లు తెలిపారు. విద్యుత్ మీటరుకు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు లింక్ చేసి200యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకున్న వారికి గృహజ్యోతి పథకం వర్తిస్తుందన్నారు.ఇప్పటికే మిగతా జిల్లాల్లో పథకం అమలు అయిందని, జిల్లాలో ఎలక్షన్ కోడ్ కారణంగా పథకం అమలులో జాప్యం జరిగిందన్నారు. పథకం అమలుకాని వారు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని పథకం నిరంతరంగా కొనసాగుతుందన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాలకు ఆర్థిక సాయం



**కొత్తకోట జూన్12 ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రంలో ఉన్న జెడ్పిహెచ ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాల మౌలిక వసతులు పాఠశాల అవసరాల కోసం కొత్తకోట మాజీ ఎంపీటీసీ గొల్లబాబు తనవంతు సహాయంగా పదివేలు ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గొల్లబాబు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లెపాగు ప్రశాంత్ , జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయేజ్, మండల అధ్యక్షులు బిచుపల్లి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, మాజీ జడ్పిటీసీ బాబు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మున్సి పల్ కోఆప్షన్ మీషేక్, శేఖర్ రెడ్డి, శివ రాములు, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అమ్మపల్లి బాలకృష్ణ, రామ్మోమన్ రెడ్డి, డబ్బు సలీం, గొల్ల బాబు, రావుల కర్ణాకర్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్, అమడబాకుల మన్యం, పాలెం బాలరాజు, తరుణ్, సుభాష్, ముస్తఫ, సాయిలు యాదవ్, శంకర్ యాదవ్, ఆంజనేయులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులు చేపట్టాలి

**అమరచింత జూన్12 ప్రభాతవార్త:** అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయం నుండి మోసట్ల వరకు అండర్ డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం అమరచింత మున్సి పల్ కమిషనర్‌కు కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, అనేక ఏళ్లుగా తాసిల్దార్ కార్యాలయం నుండి కాలువ ఉన్న వర్షపు నీరు, మురుగు నీరు వస్తున్న అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలో మురుగు నీరు నిలిచిపోవడం వల్ల ఈగలు, దోమలు విపరీతంగా పెరిగాయని కాలనీ ప్రజలు మురుగునీరు వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని వారు తెలిపారు. మున్సి పల్ అధికారులు ఇప్పటికైనా అండర్ డ్రైనేజ్ కాలువ నిర్మాణం చేసి ప్రజలకు ఎలాంటి రోగాల బారిన పడకుండా కాపాడాలని వారు మున్సి పల్ అధికారులను కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే 3,4, 8,9 వార్డు ప్రజలం కలిసి మున్సి పల్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని వారు మున్సి పల్ కమిషనరును హెచ్చరించారు. కాలనీవాసులు కే రాజన్న, ఎస్ నారాయణ, ప్రసాద్, సామేలు, మహేందర్ జి. రామ్ చందర్ జి కుమ్మరి శ్రీనివాసులు, బాలకృష్ణ, నాగప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ

**చిన్నంబావి,జూన్12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్గొండ, అమ్మాయిపల్లి, దగడపల్లి, పెద్దదగడ గ్రామాలలో ప్రభుత్వ అమ్మ ఆదర్శ పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్, డివిజనల్ పంచాయతీ అధికారి రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పంపిణీ చేసే పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఆయా పాఠశాలలో పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ట్రైనింగ్ కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని ఉత్తమ విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమవుతుందని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి విద్యను అభ్యసించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రమణరావు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బాల కార్మిక, బాల్య వివాహాలను నిర్మూలించాలి

●గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరణ చేస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి జూన్12 ప్రభాతవార్త:** జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దనోత్సవం సందర్భంగా తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ముసిని వెంకటేశ్వర్లతో కలిసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లాలో నియమించిన టాస్క్ ఫోర్స్ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో పని చేయించకుండా వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు వివిధ ప్రభుత్వ ఉపాధి, సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలతో బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించినప్పటికీ ఇంకా బడి బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారందరినీ గుర్తించాలన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పాన్ ఇండియా రెస్క్యూ రిహాబిలిటేషన్ కార్యక్రమాన్ని జూన్ 1 నుండి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు ఈనెల30 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాల కార్మికులను ఆ ఊబిలో నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, యువత కూడా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 2023 లో జిల్లాలో 132 మంది బాల కార్మికులను, ఈ ఏడాది ఇప్పటి దాకా 85 మందిని గుర్తించి బడిలో చేర్పించినట్లు తెలిపారు. బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం ఎవరైనా 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే సంబంధిత యజమానులకు మూడు సంవత్సరముల వరకు జైలు శిక్ష, లేదా రూ.20 వేలనుంచి రూ.50 వేల వరకు జరిమానా లేదా రెండు విధించవచ్చని తెలిపారు. ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే 1098 చైల్డ్ లైన్ నెంబర్‌కి ఫోన్ చేసి తెలపవచ్చు అన్నారు. ప్రస్తుతం బడిబాట కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నందున ఇంటింటికి తిరిగిపిల్లలు బడిలోచదువుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై ముద్రించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సుధారాణి, డిఎంహెచ్ఓ డా.శశికళ, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటరమణ, సిడబ్ల్యుసి చైర్మన్ సహదేవుడు, డిసిపిఓ నరసింహ, సెక్టోరియల్ అధికారిని ఎస్తేరు రాణి, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య

బిఆర్ఎస్ పాలనలో గత 10 సంవత్సరాలుగా విద్య వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైంది: దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



విద్యార్థులకు పాఠ్యపుస్తాకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**కొత్తకోట జూన్ 12 ప్రభాతవార్త:** ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్యను అందిస్తామని బిఆర్ఎస్ పాలనలో గత 10 సంవత్సరాలుగా విద్య వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందనీ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోట మున్సి పాలిటీ కేంద్రంలోని వేసవి సెలవులు అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా యూనిఫార్మ్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన, గుణాత్మకమైన విద్య అందుతుందని అన్నారు. సర్కార్ బడుల్లో విద్యార్థుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా స్కూల్ ప్రారంభం రోజునే యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ విద్యార్థులకు అందజేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి కోడ్ కి ముందే ప్రభుత్వం తెలంగాణ లో 26 వేల స్కూల్ లకి 11 వందల కోట్ల తో అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో మౌలిక వసతులు అన్ని కల్పించామన్నారు. గత 10 సంవత్సరాలుగా విద్య నిర్లక్ష్యానికి గురైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత విద్య ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖ ఐఏఎస్, ఐపీఎస్‌లు ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన వాళ్లమన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పాఠశాలలో అనుభవమైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. పాఠశాలలో అనేక వసతులు కల్పిస్తున్నామన్నారు. విద్యకి రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, కంప్యూటర్ ఇలా అన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలో ఏం అవసరం ఉన్న తీరుస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సమాజం గురించి, విద్య గురించి ఉపాధ్యాయులు అవగాహన అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్దులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి,బోయేజ్, మండల అధ్యక్షులు బిచపల్లి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, మాజీ జడ్పీటీసీ బాబు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,మున్సి పల్ కో ఆప్షన్ మీషేక్, శేఖర్ రెడ్డి, శివ రాములు,కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అమ్మపల్లి బాలకృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, డబ్బసలీం, గొల్లబాబు, రావుల కర్ణాకర్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్, అమడబాకుల మన్యం, పాలెం బాలరాజు, తరుణ్, సుభాస్, ముస్తఫ, సాయిలు యాదవ్,శంకర్ యాదవ్, ఆంజనేయులు సాగర్ తదితరుల పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ



విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తున్న జిల్లా డిఆర్‌డిఎ అధికారులు

**ఇటిక్యాల,జూన్ 12 ప్రభాతవార్త:** ఏప్రిల్ 23వ తేదీన వేసవి సెలవుల కోసం మూతపడిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం పున: ప్రారంభం కావడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బడిగంట మోగింది. ఈ నేపథ్యంలోనే ప్రొ॥ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామం లోని పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, ఎంపిడిఓ మహ్మద్ ఆజార్ మోహియుద్దిన్, ఎంఈఓ రాజు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే తిమ్మాపురం ప్రాథమికోన్నత పాఠశాలల్లో జిల్లా డిఆర్‌డిఎ అడిషనల్ పిడి నరసింహులు, డిపిఎం విలాస్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపయ్య, ఇందిరాక్రాంతి సిసి బీచుపల్లి ఉపాధ్యాయులు, మహిళా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంతురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్, కార్పోరేట్ స్థాయిలో విద్యను ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తుందని అలాగే పాఠశాలలో విద్యార్థులకు బాగా చదువుకునేందుకు మౌలిక వసతులు పనులు చేపట్టిందని అలాగే విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తుందని అంతేకాక ఉదయం అల్పాహారం పంపిణీకి కూడా ప్రభుత్వం నిర్ణయించిందని మధ్యాహ్న భోజనం కూడా అందిస్తుందని అందుకు గ్రామాలలోనితల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బడిఈడు గల పిల్లలు పాఠశాలలోనే ఉండాలని పిల్లలను పనికి పంపవద్దని తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలోఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, ఎంపిడిఓ మహ్మద్ హజార్ మోహియుద్దిన్, ఎంఈఓ రాజు, గ్రామ తాజా, మాజీ సర్పంచ్ రవిందర్‌రెడ్డి, గ్రామ ముఖ్య నాయకుడు శ్రీధర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి



విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మక్తల్,జూన్ 12 ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. మక్తల్ పట్టణంలోని టిజిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ స్కూల్, కళాశాల విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాల పట్ల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్ రూమ్స్, టెంపుల్ టికెట్స్, ట్రైన్ టికెట్స్ బుకింగ్స్ కోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తున్నారా? జాగ్రత్త సైబర్ మోసగాళ్లు గూగుల్ యాడ్స్ కొనుగోలు చేసి నకిలీ నంబర్లు పోస్ట్ చేస్తున్నారు. అందులో ఉన్న నకిలీ నంబర్లకు కాల్ చేస్తే సైబర్ మోసగాళ్లు బుకింగ్ కోసం ముందుగా కొంత డబ్బులు కట్టాల్సి ఉంటుందని మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానికి డబ్బులు పంపించుమంటారు వాళ్లు చెప్పింది నమ్మి క్యూ ఆర్ కోడ్‌కు స్కాన్‌చేసి డబ్బులు పంపించకండి అది సైబర్ నేరగాళ్ల పని అని గుర్తుంచుకోండి. కస్టమర్ కేర్ నంబర్‌ను సంబంధిత వెబ్‌సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి. సైబర్ నేరగాలు గూగుల్‌లో నకిలీ కస్టమర్ కేర్ నంబర్లను ఉంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు జాగ్రత్తగా ఉండండి. మీకు కాల్‌చేసి కస్టమర్ కేర్ వాళ్లు ఏదైనా లింక్స్ ద్వారా కానీ ఫోన్ కాల్‌లో గాని మీ బ్యాంకు వివరాలు అడిగినా లేదా ఏదైనా యాప్ ఇన్స్టాల్ చేయమని చెప్పినా వాళ్ళు సైబర్ మోసగాళ్లని గుర్తించండి. ఎవరైనా మిమ్మల్ని మెసేజ్ ఫోన్‌కాల్స్ ద్వారా మీకు బ్యాంక్ వివరాలు అడిగితే వాళ్ళు సైబర్ నేరగాళ్లని గుర్తించండి. బ్యాంకు వారు ఏ కస్టమర్ కేర్ సంస్థ వారైనా మీ బ్యాంకు వివరాలు, ఓటిపిని అడగరని గుర్తుంచుకోండి. గూగుల్లో కంటికి కనిపించిన ప్రతీది నమ్మకండి కొంచెం ఆగి ఆలోచించండి అది సైబర్ మోసం కూడా ఉండవచ్చు. మీకు తెలియని వ్యక్తులు కాల్‌చేసి కానీ మీ ఫోన్‌లో లింకు ద్వారా కానీ మీ బ్యాంకు ఖాతా వివరాల గురించి అడిగితే వాళ్ల ఆన్‌లైన్ మోసగాళ్లుగా గుర్తించండని తెలిపారు. విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురై నట్లయితే 1930, గుర్తుకు రావాలి వెంటనే 1930 లేదా డయల్ 100 కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# వర్షపు నీటిని తొలగించి అంటువ్యాధుల నుండి రక్షించండి



ఉర్దూ మీడియం పాఠశాలకు వెళ్లే రహదారిపై వర్షపు నీరు చేరిన దృశ్యం

**ఆత్మకూర్ జూన్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో గత మూడు రోజులుగా నిరాఘాతంగా కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు ఎక్కడికక్కడే పేరుకుపోవడంతో అంటువ్యాదలు ప్రభలే అవకాశం ఉందని పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ప్రధానంగా ఆత్మకూర్ పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల భార్గవి నగర్ నేతాజీ నగర్ వాల్మీకి నగర్ తదితర కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిపోవడంతో ముసలి వర్షాలకు వర్షపు నీరు రోడ్లపై ఎక్కడికక్కడే చేరి దుర్గంధ భరితమైన వాసన రావడంతో దోమలు ప్రవేశించి అంటువ్యాధులు ప్రబలి అవకాశముందని ఆయా కాలనీల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇప్పటికే వర్షపు నీటికి విద్యుత్ అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ప్రతిరోజు తీవ్ర ఇకతకు గురవుతున్నామని ఆయా కాలనీలవాసులు వాపోతున్నారు ప్రధానంగా ఆయా కాలనీలలో చేరిన వర్షపు నీటితో పాటుగా గాంధీ చౌరస్తాలో జరుగుతున్న రోడ్డు పనులు నేపథ్యంలో వర్షపు నీరు చేరి ఇతర గ్రామాల నుంచి వచ్చే పోయే ప్రజలకు సైతం తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయని పాదచారులు వాపోతున్నారు ఇప్పటికైనా మున్సి పల్ అధికారులు స్పందించి వర్షాలకు రోడ్లపై నిలిచిన తొలగించి అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు వర్షపు నీటిని తొలగించే విషయంపై ఆత్మకూరు మున్సి పల్ కమిషనర్ నాగరాజును ప్రభాతవార్త వివరణ కోరగా నీరు ఎక్కడ చేరినా తమకు సమాచారం అందించిన పక్షంలో మున్సి పల్ సిబ్బందితో తక్షణమే శుభ్రం చేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేత

**వెల్దండ, జూన్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా బుధవారం పాఠశాలలోబడిగంట మోగడంతో పాఠశాలలు తెరుచుకున్నాయి. వెల్దండమండలంలో యూపీఎస్‌లు5,ప్రాథమిక పాఠశాలలు 39, హైస్కూల్ 7 పాఠశాలలు తెరుచుకోవడంతో విద్యార్థులకు పాఠశాలలకు పరుగులు పెట్టారు. పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందాయని ఎంఈఓ శంకర్‌నాయక్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన కోసం సమావేశాలు నిర్వహించి మౌళిక వసతుల కల్పనకు ప్రధానోపాధ్యాయులు పూర్తి చేయాలన్నారు. బడిబాట నిర్వహిస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని ఎంఈఓ సూచించారు. బుధవారం పాఠశాలలు తెరుచుకోవడంతో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించారు.

## బకాయిలు చెల్లించకుంటే నోటీసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 12 ప్రభాతవార్త:** మున్సి పల్ షాపుల యజమానులు బకాయిలు చెల్లించకుంటే నోటీసులు జారీ చేస్తామని రెవెన్యూ ఆఫీసర్ ఖాజా తెలిపారు. బుధవారం క్లాక్‌టవర్ దగ్గర మున్సి పల్ బకాయిగలషాపులను చెల్లించమనిదుకాణ యజమానులకు సూచించారు. ఎప్పటికప్పుడే అద్దెలనుచెల్లించాలని, పెండింగ్ బకాయిలు ఉంచరాదని మున్సి పాలిటీఅభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. బకాయిలు చెల్లించనివారికినోటీసులుజారీ చేస్తామని హెచ్చరించారు.

## డిజిటల్ స్టూడియో బుక్ సెంటర్ ప్రారంభం

**అడ్డాకుల,జూన్12 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలో ఎస్‌బిఐ బ్యాంక్ పక్కన మహేష్ డిజిటల్ స్టూడియో బుక్ సెంటర్ జిరాక్స్ షాపును నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై షాపును ప్రారంభించారు. మహేష్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజగోరి, ఎంపిటిసి రంగన్నగౌడ్, గణేష్, చంద్రయ్య,రమేష్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు ఎల్సరి బాలరాజు, వివిధ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కు అందజేత

**అలంపూర్ జూన్ 12 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండల పరిధిలోని జిల్లెడుదిన్నే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త హరిజన మారెన్న రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఉండటంతో ప్రమాద బీమా చెక్కు ముంజూరు అయ్యింది. ఈ చెక్కును బుధవారం ఎమ్మెల్యే విజేయుడు మారెన్న సతీమణి జయమ్మ కు అందజేశారు. పార్టీకి కార్యకర్తలే కన్న బిడ్డలు. ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందిఅని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాగేష్, రవి కుమార్, మద్దిలేటి, దివాకర్,యుగంధర్,మహానంది,బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కరాటే గోల్డ్‌మెడలిస్ట్ సయ్యద్ అహ్మద్ అన్సార్‌కు సన్మానం

**భూత్పూర్,జూన్ 12,ప్రభాతవార్త:** కరాటే రాష్ట్రస్థాయి కటాస్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన సయ్యద్ అహ్మద్ అన్సార్‌ను బుధవారం భూత్పూర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్ శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరాటే సీనియర్ మాస్టర్ విబిపి చైర్మన్ అశ్వక్,కరాటే లక్ష్మణ్‌నాయక్,అన్సార్ తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన కతలప్పకు సన్మానం

**మక్తల్ రూరల్,జూన్12 ప్రభాతవార్త:** స్థానిక జిల్లా సిఐ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ కథలప్పను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను చట్ట పరిధిలో సమాజానికి న్యాయం చేస్తూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న పోలీస్ కథలప్ప మరెన్నో ఉన్నతమైనటువంటి పదవులను చేపట్టి ప్రజలకుసేవలందించాలని కోరుకుంటూఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జుట్ల శ్రీనివాస్‌లు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెద్దింటి మల్లేష్, జెవిపిఎస్ నారాయణపేట రమేష్ పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్‌లో మహాయజ్ఞం

**మక్తల్ రూరల్,జూన్ 12 ప్రభాతవార్త:** పాఠశాలల పున: ప్రారంభం సందర్భంగా మక్తల్ పట్టణంలో స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో గాయత్రి మహాయజ్ఞాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో యజ్ఞం నిర్వహించి తదనంతరం పాఠశాల వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు

**బాలానగర్,జూన్ 12 ప్రభాతవార్త:** బాలానగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్‌నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలను బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శంకర్‌నాయక్ స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయించి సన్మానించి శంకర్‌నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ మండల అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక పార్టీ అన్ని విధాలుగా ముందుకు వెళ్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. తన జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సన్మానించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మిషన్ భగీరథ ట్యాప్ కనెక్షన్ డేటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలి

**తెల్కపల్లి,జూన్ 12 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ ట్యాప్ కనెక్షన్ సర్వేలో భాగంగా లబ్దిదారుల వివరాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఓ కృష్ణయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరారం, నడిగడ్డ, తాళ్లపల్లి, కార్వంగ తదితర గ్రామాలలో నమోదు ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పూర్తి చేసిన పనులను పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులు సక్రమంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. తాళ్లపల్లి గ్రామంలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులకు రావాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. నడిగడ్డ,తాళ్లపల్లి నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తుల పంపిణీ

**అయిజ జూన్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంకాపురం గ్రామంలోని పాఠశాలలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన జోగులాంబ గద్వాల జిల్లా డిఆర్‌డిఏ నరసింగ రావు 2024-25 విద్యా సంవత్సరము గాను విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పాఠశాల ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులందరూ ప్రభుత్వ సౌకర్యాలను చక్కగా వినియోగించుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు.అనంతరం పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా ఎంపికైన సర్వసతీ మల్లేష్ పాఠశాల అభివృ ద్ధి కోరకు తన వంతుగా 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది, ఆర్థిక సహాయనిగాను పాఠశాల తరఫున ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు చైర్మన్ గారకి తెలియే యడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ప్రస్తుత డైరెక్టర్ సంకాపురం రాముడు, ఎఈ లక్ష్మన్న, పాఠశాల ఉపాధ్యాయులు శిరీష్, లత, మాజీ ఉపసర్పంచ్ ఈశ్వర్‌గ, మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజ ప్రతినిధులు, పంచాయతీ సెక్రెటరీ, బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి భాగం..

పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడమే కాకుండా, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని కాబట్టి అందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులతో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని చెప్పారు. బడి బయట పిల్లలు ఎవరూ ఉండొద్దని, అలాంటి వారిని గుర్తించి బడిలో చేర్పించాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని చెప్పారు. విద్యార్థులునాలెడ్జి, నైపుణ్యం,వ్యక్తిగత వికాసంతఈ మూడింటికి పై దృష్టి సారించాలన్నారు. ఒక అమ్మాయి చదువు ఇంటికి వెలుగు అని, నేడు అన్ని రంగాల్లో బాలికలు ముందున్నారని చెప్పారు.

**విద్యారంగం బలోపేతానికి సీఎం కృషి : ఎమ్మెల్యే మేఘారెడ్డి**

రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతం కోసం సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. బడిబాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్, పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి పిల్లలందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని, ఎల్లవేళలా సహకారం ఉంటుందని తెలిపారు.కలెక్టర్ల పర్యవేక్షణతోనే పాఠశాలల్లో మెరుగైన విద్య: జడ్పిచైర్మన్ లోకనాథ్‌రెడ్డి పిల్లల పౌష్టికాహారం తీసుకుని చక్కగా చదువుకోవాలని జడ్పిచైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే బాగా చదువుకోవాలని ఈ వయసు మళ్ళీ తిరిగి రాదని సూచించారు. విద్యారంగంపై కలెక్టర్లు ప్రత్యేక చొరవతీసుకోవడం వల్లే ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని చెప్పారు. ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. పిల్లలు గొప్పగా ఎదిగిరాష్ట్రానికి, దేశానికి మంచి పేరే తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్ధినుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి పదో తరగతిలో మంచి మార్కులుసాధించిన విద్యార్థులకుశాలువతో సత్కరించారు. అంతకు ముందు కలెక్టర్ తాడిపర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం లో పాల్గొనివిద్యార్థులకు పుస్తకాలు, దుస్తులుపంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆర్.డీ.ఓ పద్మావతి, మున్సిపల్ కమిషనర్, ఎంపీపీ కిచ్చారెడ్డి, మున్సిపల్ చైర్మన్‌పుట్టపాకుల మహేష్,వైస్ చైర్మన్‌పాకనాటి కృష్ణ, తహసీల్దార్, ప్రిన్సిపాల్ ఉమాదేవి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆకలి గోస పట్టదా..

మొదటి పేజీ తరువాయి భాగం..

కొన్ని నెలలుగా, కాలం గడుపుతున్నారని. జీతాలు ఇచ్చి కూడా విచారణ జరుపు వచ్చు జిల్లా సూపరింటెండెంట్, అధికారులు, కాంట్రాక్టర్ పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి కార్మికుల జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి అన్ని కార్మికులు, కార్మిక సంఘం నాయకులు కోరుతున్నారు.

**త్వరలో కార్మికుల సమస్యలు తీరతాయి : డాక్టర్ రంగరావు, సూపరింటెండెంట్, వనపర్తి జిల్లా దవాఖాన...** కొంతమంది సమాచార హక్కు చట్టంలో ఫిర్యాదు చేయడంతో, కాంట్రాక్టర్ ఉన్న కార్మికుల కన్నా ఎక్కువ కార్మి కులు ఉన్నట్లు చూపిస్తూ బడ్జెట్ రిలీజ్ చేసుకుంటున్నారు. దానిపైన నిజ, నిర్ధరణ కమిటీ వేసి కలెక్టర్ ఆదేశానుసారంతో త్వరలో కార్మికుల సమస్యల తీరిపోయే విధంగా విచారణ కొనసాగుతుంది. త్వరగా పూర్తి చేసి కార్మికుల జీతాలను జమ అయ్యే విధంగా చూస్తాం. ఇప్పటికే కాంట్రాక్టర్‌కి ఒక నెల జీతం ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## వెబ్‌సైట్‌లో సీనియార్టీ జాబితా

- నేటి ఉదయం వరకు అభ్యంతరాలు తెలపండి - డీఈఓ రవిందర్ వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్12 ప్రభాతవార్త:** జిల్లాలోని ఉపాధ్యాయులు ఎస్‌ఎ(తెలుగు), ఎస్‌ఎ(హిందీ),ఎస్‌ఎ (ఉర్దూ), ఎస్‌ఎ (ఫిజికల్ ఎడ్యుకేషన్) కు సంబంధించిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.పాలమూర్‌బడి.ఇన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు మహబూబనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ తెలిపారు. ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గురువారం ఉదయం 10 గం.ల వరకు డైట్ కళాశాలలో సంబంధిత రుజువులతో సమర్పించాలని సూచించారు. ఎల్‌ఎఫ్ల్ హెచ్‌ఎం ప్రమోషన్ కొరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులు పోస్టుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులందరూ తమ ఒరిజినల్ ధృవపత్రాలను గురువారం ఆర్‌విఎం హాల్‌లో ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు.

**కావలసిన ధృవపత్రాలు:** పదవ తరగతి మార్కుల జాబితా,ఇంటర్ మార్కుల జాబితా, డిఎడ్ లేదా టిటిసి ధృవపత్రం,నియామక పత్రం, కుల ధృవీకరణ పత్రం,అంగ వైకల్యం ధృవీకరణ పత్రం పై ధృవపత్రాలతో కార్యాలయంలో హాజరు కావాలని డీఈఓ సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**కల్వకుర్తిటౌన్, జూన్ 12 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యఅందుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడిబాట కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు,భోజనం,దుస్తులు,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ఉంటుందన్నారు.కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు నసీమా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రూ.5 లక్షల ఎల్‌ఓసి కాపీని అందించిన ఎమ్మెల్యే

**ఇటిక్యాల,జూన్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పుటాన్‌దొడ్డి గ్రామానికి చెందిన స్వప్న ఆపరేషన్ కొరకు బుధవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రూ.5లక్షల ఎల్‌ఓసికాపీని హస్బెన్‌కు అందజేశారు. కార్యక్రమంలో యుగంధర్, మహానంది, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లురవిని కలిసిన కాంగ్రెస్ నేత

**వంగూరు, జూన్ 12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి ఎన్నికల్లో గెలుపొంది మొదటి సారి అచ్చంపేట నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మండల ప్రచార కమిటీ చైర్మన్ మందా పాండురంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిశాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లురవిని అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించడంతో పాటు వంగూరు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎంపీ నిధులను అందించాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని ఆయన కోరారు. ఎంపీ మల్లురవి స్పందిస్తూ వంగూరు మండలాన్ని అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.నమ్మిన ప్రజల, కార్యకర్తల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వారి వెన్నంటే ఉండి కాపాడుకుంటానని ఆయన తెలిపారు. ఆయన వెంట వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్‌రావు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిశీలన

**చిన్నంబావి,జూన్12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో చిన్నంబావి బాలికల కస్తూర్బా పాఠశాల,చిన్నమారు గ్రామ ప్రాథమిక పాఠశాలను మండల జడ్పీటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి సందర్శించి వసతులను, పరిసరాలను పరిశీలించారు. మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లోఅన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల కొరత లేకుండా నాణ్యమైన విద్యనందించే సామర్థ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేఏర్పాటు చేసుకోవాలనిసగటు సామాన్య ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని కలిగించాలని ఉపాధ్యాయులు తమ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలుపిల్లలచదువుల పేరుతోలక్షల రూపాయలు ఖర్చుచేసి ఆర్థిక ఇబ్బందుల్లో పడొద్దని ముఖ్యంగా ప్రతి ఒక్కరు తమ పిల్లలకు క్రమశిక్షణ నిర్మాణం చిన్ననాటి నుండే అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోచదివిన వారుగొప్ప పదవుల్లోఉన్నారని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య

- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం
- పండగ వాతావరణంల మారిన ప్రభుత్వ స్కూలు
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

**వనపర్తి ప్రతినిధి జూన్12 ప్రభాతవార్త:** పేద ధనిక అనే తారతమ్యం లేకుండా విద్యార్థులు అందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయం ముందుకు వెళుతుందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి చిన్నారెడ్డి అన్నారు బుధవారం నుండి పునఃప్రారంభమైన విద్యాలయాల్లో పండగ వాతావరణం కల్పించే విధంగా మామిడి తోరణాలు, కొబ్బరి మాటలతో కళకళలాడుతుండగా విద్యార్థులు నూతనోత్సాహంతో బడిలో అడుగులు పెట్టారు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం వనపర్తి జిల్లా అంతట వేడుకగా ప్రారంభం కాగా గోపాల్ పేట మండలంలోని జయన్న తిర్మలాపూర్, మున్ననూర్, తాడిపర్తి, గోపాల్ పేట, ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలలో ప్రణాళిక సంఘంఉపాధ్యక్షుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా.జి చిన్నారెడ్డి తాను పుట్టి పెరిగిన ఊరు జయన్న తిర్మలాపూర్‌కావడంతో ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల తిర్మలాపైర్ కు మొదట హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాస్త ఆర్థిక స్థోమత ఉన్నవారు తమ పిల్లలను ఆంగ్లమాధ్యమంలో కాన్వెంట్ పాఠశాలల్లో చదివిస్తారని, పేద కుటుంబం వారు మాత్రం ప్రభుత్వపాఠశాలల్లో చదివిస్తారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా వాటిలో సైతం క్రమంగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతూ, అన్ని మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలలకు కల్పించి కార్పొరేట్ స్థాయి విద్యను పేద కుటుంబం వారుమాత్రం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తారన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా వాటిలో సైతం క్రమంగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతూ, అన్ని మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలలకు కల్పించి కార్పొరేట్ స్థాయి విద్యను పేద పిల్లలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత 10 సంవత్సరాల్లో విద్యాలయాల్లో సరైన వసతులు, ఉపాధ్యాయులు లేక నిర్లక్ష్యానికి గురి అయ్యిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతులు కల్పించి మునుపెన్నడూ లేని విధంగా పాఠశాలలపునఃప్రారంభం అయ్యేనాటికే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. మరి కొన్ని రోజుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా ప్రణాళికలు చేస్తుందన్నారు.త్వరలోనే మెగా డిఎస్సి నిర్వహించి11 వేల ఉపాధ్యాయులను నియమించినున్నట్లుగా తెలిపారు. తీర్మలాపూర్ ప్రస్తుతం ఉన్న పాఠశాలకు అదనంగా మరో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం చేయిస్తామని కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిర్మాలాపూర్ గ్రామంలో ఒకపెద్ద కార్పొరేట్ స్థాయి పాఠశాలను నిర్మించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపడతామని తెలియజేశారు గ్రామంలో మరో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందజేసారు. పిల్లలు బాగా చదువుకోవాలని, దాదాపు మూడు పూటలు భోజనం పాఠశాలలోనే అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నందున అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే పేర్లు నమోదు చేయించుకొని నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు. పాఠశాలకు మొదటి రోజు హాజరైె పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.కౌరవుల అందిరి పేరు సునామాసంగా చెప్పిన 4వ తరగతి విద్యార్థిని నయొమి.తిర్మలాపూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న నాయోమీ విద్యార్థిని కౌరవుల 100 మంది పేర్లను గుక్కతిప్పుకొకుండ సునాయాసంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది అదేవిధంగా మున్ననూరు ప్రాథమికొన్నత పాఠశాలలో సైతం అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తిర్మలాపూర్‌లో స్కూల్ డే ఘనంగా నిర్వహించారని కొనియాడారు. ఒదమంది పేర్లు ఏకధాటిగా చెప్పడంతో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు విద్యార్థిని నయొమీ ని శాలువతో సత్కరించారు. అనంతరం మున్ననూర్, తాడిపర్తి, గోపాల్ పేట పాఠశాలల్లో పరయటించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను అందజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డి.ఈ మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, గోపాల్ పేట ఎంపీడిఓ శంకర్, ప్రధానోపాధ్యాయులుజి.శ్రీనివాస్,మున్ననూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,వ్యాయామ ఉపాధ్యయుడు సురేందర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలను గ్రామ ఉమ్మడి ఆస్తిగా భావించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**కల్వకుర్తి, జూన్ 12 ప్రభాతవార్త:** ప్రతి ఊరిలో ఉండే పాఠశాల ఆ ఊరి ఉమ్మడి ఆస్తిగా సంపదగా భావించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులందరు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలన్నారు. పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా సరస్వతిమాత విగ్రహానికి పూజ నిర్వహించి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు కలెక్టర్, ఎంపీలు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం సర్కారు బడుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు అందించడంతో అమ్మ ఆదర్శపాఠశాల క్రిందఅన్ని రకాల మౌళిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకోస్తుందని ఆయన పేర్కొన్నారు. సర్కారు బడుల్లో చదువుకున్న విద్యార్థులు భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకోవాలని ఆయనసూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చూడాలని ఆయన తెలిపారు. చదువుతో పాటు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ సమతుల్యతపై అవగాహన కల్పించాలని, ఉన్నత రంగాల్లో రాణించిన వారు చాలా మంది ఉన్నారని, బడి, బయట పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్ధేశించుకొని వాటిని సాధించే దిశగాముందుకు సాగాలని ఆయన తెలిపారు. బడిబాట కార్యక్రమానికి హాజరైన కలెక్టర్‌నుశాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేష్, డీపీఓ కృష్ణ, కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంఈఓ బాసునాయక్, తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీఓ వెంకట్రాములు,పాఠశాల హెచ్‌ఎంలు చిరంజీవులు, వెంకటరమణ, సురేందర్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి,వట్టెపు కృష్ణయ్య, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రావు, లక్ష్మారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా...

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జూన్ 12 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో నెలకొన్న సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఆయన కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ భూమి సర్వే నెం.99లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లకు ప్రధానంగా విద్యుత్ సరఫరా లేదని, తాగునీటి సమస్య నెలకొందన్నారు. త్వరలో ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. లబ్దిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి వారికి కావాల్సిన మౌళిక వసతులను, సంక్షేమ ఫలాలను అందజేసేందుకు పనిచేస్తుందన్నారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా సంక్షేమ పథకాలపై దృష్టి సారించలేదని, ఎన్నికల కోడ్ ముగియడంతో కల్వకుర్తిలో సంక్షేమ పథకాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్,వెల్దండగ్రామ మాజీసర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తోడేటి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు ఏజాస్, గోరటి శ్రీనివాసులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఇబ్రహీం, స్థానిక నాయకులు ఉన్నారు.

**ఒక్క విద్యార్థి ఉన్న పాఠశాలను నడుపుతాం: ఎమ్మెల్యే కసిరెడ్డి**

**కల్వకుర్తిరూరల్, జూన్ 12 ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయంలో ఒకరు, ఇద్దరు విద్యార్థులు ఉంటే ఆ పాఠశాలలను మూసివేసే దిశగా గత పాలకులు పనిచేశారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క విద్యార్థి ఉన్న ఆ పాఠశాలను నడిపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సీఎం రేవంత్‌రెడ్డి కృశనిశ్చయంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి,జెడ్పీ వైస్‌చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క విద్యార్థి ఉన్న పాఠశాలకు కావాల్సిన మౌళిక వసతులు కల్పించివిద్యాబోధనే లక్ష్యంగాతమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం ప్రత్యేక కార్యచరణతో పాఠశాల నిర్వహణకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు శ్రమించాలన్నారు. తరగతి గదిలోనే విద్యార్థులభవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని,విద్యార్థులను సత్ప్రవర్తన కలిగిన ప్రయోజకులను తయారు చేయాలని ఉపాధ్యా యులను కోరారు.చిన్న తరగతుల నుంచే విద్యార్థులకు ఆంగ్ల బోధనపై మక్కువ పెంచాలని, ఆంగ్ల భాషను అంతర్జాతీయ స్థాయిలో గ్రామీణ విద్యార్థులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలనుఎంచుకునే విధంగా విద్యా ర్థులను ఉపాధ్యాయులు తయారు చేయాలన్నారు.అదే విధంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,ఏక రూప దుస్తులు, నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే విద్యార్థులకు అందించారు. బడిబాట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ మనోహర, ఆర్డీఓ శ్రీనివాస్, ఎంఈఓ బాసునాయక్, కల్వకుర్తి, మాజీ సర్పంచ్ బృంగిఆనంద్‌కుమార్, వెల్దండగ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి,బ్లాక్‌కాంగ్రెస్‌అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి,మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

**కొల్లాపూర్,జూన్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పెంట్లవెల్లి మండల కేంద్రం, కొండూరు గ్రామంలో ప్రైమరీ, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని నినదిస్తూ ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజలు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొండూరు గ్రామాన్ని ఎంపిక చేయడం శుభసూచకమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలలకు ధీటుగా విద్యనందించి దానికి కావలసిన మౌలిక వసతుల కల్పనకు జూపల్లి కృషి చేస్తున్నారని విద్యార్థులు గ్రామ పాఠశాలలోనే చేర్పించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. 10వ తగతి పూర్తయి గురుకుల పాఠశాలలో సీట్లు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లతో కలిసి పాఠశాల బలోపేతానికి చేయాల్సిన అంశాలపై గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు చర్చించారు. పెంట్లవెల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు నల్లపోతుల కురుమయ్య పలుస రవి, ఎల్లగౌడ్, కలీల్, నరసింహ, మీనిగ సత్తి, శివ పాల్గొన్నారు.

## భూసేకరణ వేగవంతం చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 12 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నుండి చించోలివరకు నిర్మాణం చేస్తున్న నేషనల్ హైవే 167ఎన్ నిర్మాణంలో భూసేకరణ, భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అధికారులనుఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేషనల్ హైవే 167ఎన్ నిర్మాణ భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపుపై రెవెన్యూ, నేషనల్ హైవే, అటవి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ హైవే 167ఎన్ జిల్లాలో 0/0 నుండి 60/255 వరకు 60 కి.మీ.లలో 40కి.మీ.నిర్మాణం పూర్తికాగా20 కి.మీ.పెండింగ్‌లో ఉందని, నిర్మాణంలో భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపులపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, నేషనల్ హైవే ఈఈ ఐ. రమేష్, ఆర్‌డిఓ నవీన్, డిఎఫ్ఓ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత అధికారుల అకస్మిక దాడులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పలు హోటల్స్, బేకరీలపై ఆహార భద్రత అధికారుల అకస్మిక దాడులు నిర్వహించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హిమాలయ రెస్టారెంట్, చిల్లి రెస్టారెంట్, బర్గర్ బేకరీలను ఆహార భద్రత ఇన్‌స్పెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో అకస్మిక దాడులు నిర్వహించి అనుమానం ఉన్న పలు నమూనాలను సేకరించి హైదరాబాద్‌లోని నాచారం ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని, పరీక్షల అనంతరం నాణ్యతలేని ఆహార పదార్థాలు వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా శుభ్రత పాటించడం, కాలం చెల్లిన వాటిని విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆహార పదార్థాలు విక్రయించే ప్రతిషాపు యజమాని లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఉచిత కరెంటు అందించాలి

**తెల్కపల్లి,జూన్ 12 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలందరికీ కరెంటు బిల్లులు మాఫీ చేసి ఉచిత కరెంటు అందజేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని చైతన్య భారతిపాఠశాలలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ అన్నిచోట్ల అమలు కావడం లేదని అన్నారు. అర్హులైన నిరుపేదలకు జీరో బిల్లులు ఇవ్వకుండా అధిక మొత్తంలో బిల్లులు వేయడం వలన పేద ప్రజలు అధిక బిల్లులు కట్టలేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న నిరుపేదలకు జీరో బిల్లు రావడం లేదని విద్యుత్ అధికారులను అడగగా ఆన్‌లైన్‌లోనే సమస్యల వలనజీరో బిల్లు రావట్లేదనిప్రభుత్వమే ఇవ్వాలనిఅంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోనే ఉచిత విద్యుత్ అమలు కాకపోవడం శోచనీయమన్నారు. ఆన్‌లైన్ సమస్యలు ఆన్‌లైన్ సమస్యలు సవరించి విద్యుత్ అధికారులకు సరైన సూచనలు ఇచ్చి నిరుపేదలందరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలయ్యేలా చర్యలుతీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయకపోతే మండల కేంద్రంలోని విద్యుత్ ఏఈ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో భూ పోరాటాలు ఇండ్ల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గోపాస్ లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు విజయ్‌గౌడ్, మండల కమిటి సభ్యులు రామకృష్ణ, జగదీష్‌బాబు, కొంగరి కాశన్న, గోరటి కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**చిన్నచింతకుంట,జూన్12 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందిస్తున్నారని జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూపదుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ఆమె కోరారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంది. కావున చదువుపై మక్కువతో పాఠశాలకు విధిగా రావాలని ఆమె కోరారు. తమ పిల్లలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ఏకరూప దుస్తుల తయారీ అప్పగించి సకాలంలో విద్యార్థులకు అందించారని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రత్యేక దృష్టి సారించిందనిఆమె తెలిపారు.ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యార్థులకు విద్యను అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, మండల కో ఆప్షన్ మహమూద్, ఎంపిటిసి ఉషారాణి ప్రేమ్‌కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, నాయకులు యాకోబ్, ప్రతాప్, పాఠశాల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**భూత్పూర్,జూన్ 12,ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఘన విజయం సాధించిన నవీన్‌కుమార్ రెడ్డిని బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన స్వగ్రామమైన అన్నాసాగర్‌లో శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.బీఆర్‌ఎస్ కష్టకాలంలో ఉన్నప్పుడు నవీన్‌కుమార్‌రెడ్డి విజయం బీఆర్‌ఎస్‌కు కొత్త ఊపిరి పోసిందని అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణలో ఉండడం తెలంగాణ ప్రజలు అదృష్టంగా భావించాలన్నారు. గడిచిన పదేళ్ల పాటు మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాయని,ఇటీవల గ్యారంటీల పేరిట ప్రజల్ని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని విమర్శించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల్ని అప్రమత్తం చేసి వారి ఓటు బ్యాంకును బీఆర్‌ఎస్ వైపుకు మళ్లించేందుకు బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు.కష్టకాలంలో కూడా తెలంగాణ ప్రజలు,ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్‌కు అండగా నిలిచి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డిని గెలిపించారని పేర్కొన్నారు.

**ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ఆల కొండంత అండగా నిలిచారు : ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి**

ఎన్నికల్లో తనకు ఎల్లవేళలా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వెన్నంటి ఉండి తనకు కొండంత అండగా ఉన్నారని నూతన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఎన్నికల్లో ఒంటరి పోరులో బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు తనకు మద్దతు తెలిపి తన విజయానికి పాటుపడ్డారని అన్నారు.తన రాజకీయ జీవితం బీఆర్‌ఎస్‌కే అంకితమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి లక్ష్మి,మాజీ ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజులతో పాటు భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్,తూముశ్రీనివాస్‌రెడ్డి,మొల్గర నర్సింహులుగౌడ్, రామన్‌గౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,మనెమోని సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఊర కుక్కల దాడిలో జింక మృతి

**కల్వకుర్తి, జూన్ 12 ప్రభాతవార్త:** ఊర కుక్కలు దాడి చేయడంతో జింక మృతి చెందిన సంఘటన చారకొండ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. చారకొండ, గోకారం బీట్ అధికారి వెంకటరమణ వివరాల ప్రకారం... మండల కేంద్రంలో ఉదయం 7 గంటలకు అంబేద్కర్ చౌరస్తా సమీపంలో అయ్యంగార్ బెకరీ వెనుక భాగంలో జింక మృతదేహం ఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు ఎస్‌ఐ రాజశేఖర్, కానిస్టేబుల్స్ అరుణాచలం, జంగయ్య, తిరుమల్‌రావులు సంఘటన స్థలాన్ని పరిశీలించి జింక మృతదేహన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మండల పశువైద్యులు శివకుమార్ బృందం ఆధ్వర్యంలో జింక మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించారు. ఊర కుక్కల దాడిలో జింక మృతి చెంది ఉండవచ్చునని పశువైద్యులు శివకుమార్ నిర్థారించారు. జింక మృతదేహన్ని తుర్కలపల్లి గ్రామంలో పల్లె ప్రగతి సమీపంలో ఖననం చేసినట్లు బీట్ అధికారి వెంకటరమణ తెలిపారు.

## నోట్‌బుక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ,జూన్ 12 ప్రభాతవార్త :** మండలంలో ఉన్న తిరుమలోనిపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్కులను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, నాయకులు రామునాయక్, మాజీ ఉపసర్పంచ్ సురెందర్‌రెడ్డి, విఠల్‌నాయక్, రవినాయక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.